అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
శనివారం 15, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :33 | పేజీలు :05

## జన జీవనంలోకి మావోయిస్టులు



- భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు
- వీరిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు

03

## గుడ్డలూడదీసి కొడతా..

- అసాంఘిక భాష వాడితే ఊరుకోం..
- నకిలీ జర్నలిస్టులకు రేవంత్‌రెడ్డి మాస్ వార్నింగ్
- తన ఫొటోలు దుర్మార్గులు మార్ఫింగ్ చేశారు
- సోషల్ మీడియాపై మంత్రి సీతక్క ఆగ్రహం

05



- కొద్దిరోజుల క్రితమే ఉత్తర్వులు జారీ !
- కౌన్సెలింగ్ లేకుండా 40 మంది కానిస్టేబుళ్లకు స్థానచలనం !
- బదిలీల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురి ఆరోపణలు
- డబ్బు చేతులు మారిందంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు
- వరంగల్ కమిషనరేట్ పరిధిలో కలకలం

02



# పోలీస్‌శాఖలో బదిలీల లొల్లి !

## నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫర్స్ !

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుళ్ల బదిలీ అంశం వివాదాస్పదం అవుతోంది. నిబంధలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫర్స్ జరిగాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కౌన్సిలింగ్ లేకుండానే 40 మంది కానిస్టేబుళ్లకు స్థానచలనం కల్పించడం ఏంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొందరు పైరవీలతో కోరుకున్న చోట (ముఖ్యంగా నగరంతోపాటు చుట్టుపక్కల పోలీస్‌స్టేషన్లో) పోస్టింగ్ దక్కించుకుట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈక్రమంలోనే పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారిందని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు సైతం అందినట్లు తెలుస్తోంది. కాగా బదిలీ అయినవారిలో కొందరు కానిస్టేబుళ్లు ఇప్పటికే ఠాణాల నుంచి రిలీవ్ కాగా, మరికొందరు మాత్రం ఇంకా అదేచోట కొనసాగుతున్నట్లు సమాచారం. బదిలీల అంశంపై ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఉన్నతా ధికారులు ఎలా ముందుకు వెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ అంశం ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



# మళ్లీ వసూళ్ల దందా షురూ..!

- క్వారీల్లో మొదలైన అక్రమ వసూళ్లు
- ప్రభుత్వ ఆశయాలు అడిఆశయాలైన వైనం
- జేసీబీ, ఇతర ఛార్జీల పేరుతో బలవంతపు వసూళ్లు
- పట్టించుకోని ఆ అధికారి

04

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక రీచుల్లో వసూళ్ల దందా మళ్లీ మొదలైంది. ఇసుక అక్రమ విషయాల్లో సర్కారు కఠినాత్మక నిర్ణయాలను కాంట్రాక్టర్లు బాజాప్త బేఖాతరు చేస్తూ ముందుకుసాగుతున్నారు. ఇందుకు సంబంధిత శాఖ అధికారుల ప్రోద్బలం లభించడంతో ఇసుక కాంట్రాక్టర్లు వినూత్న పద్ధతిలో అక్రమ వసూళ్ల పర్వానికి తెరలేపినట్లుగా తెలుస్తోంది. పట్టించుకోవాల్సిన వారెవ్వరూ అసలే పట్టించుకోకపోతుండడంతో సదరు క్వారీల కాంట్రాక్టర్లు స్వీయ నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వ విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో చేసేదేం లేక ఇసుక లారీల డ్రైవర్లు అక్రమ వసూళ్ల దాష్టికానికి బలవుతున్నట్టుగా తెలుస్తోంది.

–అక్షరదర్బార్, కాటారం

## కొమ్మాల జాతరలో భక్తుడు మృతి

- వ్యవసాయ బావిలో పడి యువకుడు దుర్మరణం
- మృతుడి స్వగ్రామం సంగెం మండలం పల్లారిగూడ



03

- రాజకీయ ప్రభలతో పార్టీల బల ప్రదర్శన
- గిర్నిబావి సెంటర్ జనసంద్రం పోలీసుల భారీ బందోబస్తు
- రాజకీయ నాయకుల అత్యుత్సాహం.. పోలీసుల లాఠీ ఛార్జ్
- రాజకీయ ప్రభలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి, మాజీ ఎమ్మెల్యే పెద్ది
- దుగ్గొండి మండలం నుంచి భారీగా కదిలిన రాజకీయ ప్రభలు



గిర్ని బావి సెంటర్‌లో పోలీసుల వైఖరికి రాస్తారోకో చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది

## రాజకీయ జాతరగా కొమ్మాల జాతర

03

ప్రత్యేక ఆకర్షణగా రాజకీయ ప్రభలు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## పోలీస్ శాఖలో
# బదిలీల లొల్లి !


- నిబంధలనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫర్స్ !
- కొద్దిరోజుల క్రితమే ఉత్తర్వులు జారీ !
- కౌన్సెలింగ్ లేకుండా 40 మంది కానిస్టేబుళ్లకు స్థానచలనం !
- బదిలీల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురి ఆరోపణలు
- డబ్బు చేతులు మారిందంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు
- వరంగల్ కమిషనరేట్ పరిధిలో కలకలం

**అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుళ్ల బదిలీ అంశం వివాదాస్పదం అవుతోంది. నిబంధలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫర్స్ జరిగాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కౌన్సిలింగ్ లేకుండానే 40 మంది కానిస్టేబుళ్లకు స్థానచలనం కల్పించడం ఏంటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కొందరు పైరవీలతో కోరుకున్న చోట (ముఖ్యంగా నగరంతోపాటు చుట్టుపక్కల పోలీస్‌స్టేషన్లో) పోస్టింగ్ దక్కించుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈక్రమంలోనే పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారిందని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు సైతం అందినట్లు తెలుస్తోంది. కాగా బదిలీ అయినవారిలో కొందరు కానిస్టేబుళ్లు ఇప్పటికే ఠాణాల నుంచి రిలీవ్ కాగా, మరికొందరు మాత్రం ఇంకా అదేచోట కొనసాగుతున్నట్లు సమాచారం. బదిలీల అంశంపై ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఉన్నతాధి కారులు ఎలా ముందుకు వెళ్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ అంశం ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

### అసలేం జరిగింది..

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొద్ది రోజుల క్రితం 40 మంది కానిస్టేబళ్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. ఇందులో ఎక్కువ మంది కానిస్టేబుళ్లు నగరంతోపాటు చుట్టుపక్కల కోరుకున్న ఠాణాల్లో పోస్టింగ్ పొందినట్లు ఆరోపణలు వస్తున్నాయి. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని, పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని బదిలీల్లో చోటుదక్కని పలువురు ఆరోపిస్తున్నారు. ఈక్రమంలోనే నిబంధలనలకు విరుద్ధంగా బదిలీలు చేపట్టారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఎప్పుడైనా బదిలీలు జరిగినప్పుడు ప్రభుత్వం కౌన్సెలింగ్ చేపట్టేదని, ఒకేచోట ఐదేండ్లపైబడి పనిచేసే వాళ్లకు ముందుగా అవకాశం కల్పించేదని అంటున్నారు. ఈ నిబంధనలు పక్కనపెట్టి కేవలం పైరవీలకు పెద్దపీట వేసి చేపట్టిన బదిలీల ప్రక్రియతో తాము తీవ్రంగా నష్టపోతామని, వీరంతా విధుల్లో చేరితే మళ్లీ ఐదేండ్ల వరకు తమకు అవకాశం దక్కదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



GOVERNMENT OF TELANGANA
(POLICE DEPARTMENT)

C.O.No.601/2025
File No.A10-TRNS/24/2025

Office of the Commissioner of Police,
Warangal, Date:10-03-2025.

**ORDER**

Sub:- Police Commissionerate -Warangal – Transfer and Posting of certain Police Personnel of Warangal Commissionerate – Orders – Issued.

***

The following Police personnel are transferred and posted to the places as shown against each with immediate effect on their request and cost. They are not entitled for TTA and joining time.

| Sl.No | Name | Rank/ Gl.No | Present Place of Posting | Posted to |
|---|---|---|---|---|
| 1 | J.Devender | PC 2167 | Hanamkonda PS | KUC PS |
| 2 | B.Ramesh | PC 1265 | Palakurhty PS | City Guards |
| 3 | Ch.Hanumanthu | PC 1244 | Mamnoor PS | CCS, Warangal |
| 4 | D.Sampath Kumar | PC 1184 | Jangaon PS | CTC, Warangal |
| 5 | A.Naveen Kumar | PC 557 | Sangem PS | Bachannapet |
| 6 | B.Anil Kumar | PC 74 | Velair PS | Raghunathpally PS |
| 7 | P.Vidya Laxmi | PC 2099 | Bachannapet PS | Jangaon PS |
| 8 | B.Raju | PC 1737 | Lingala Ghanpur PS | Hanamkonda Traffic |

The officers concerned will take action accordingly and report compliance.

Sd/-Ambar Kishor Jha, IPS.,
Commissioner of Police,
Warangal.

To.
The individuals.
Through: The officers concerned.
Copy to the DCsP, East Zone, West Zone and Central Zone.
Copy to all ACsP of Warangal Commissionerate.
Copy to the concerned officers.
Copy to all section Assistants and section Supdts. of CPO, Warangal.
Copy to Inspector of Police, IT Core, Warangal.

//t.c.f.b.o//

Ramadevi 10/3/2025
Superintendent-A
CPO, Warangal

## తల్లి..వెళ్ళిపోయావా..!

- అనాథ వృద్ధురాలి అంత్యక్రియల్లో పాల్గొన్న సీఐ పెండ్యాల దేవేందర్

అక్షర దర్బార్,తొర్రూరు: మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ వృద్ధురాలి అంతిమయాత్రలో పాల్గొని మానవత్వం చాటుకున్నారు. ఈ సంఘటన నెల్లికుదురు మండలంలోని ఆలేరు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఆలేరు గ్రామానికి చెందిన చీకటి ఉపేంద్ర (65) అనే అనాథ వృద్ధురాలికి ఎవరు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో తినడానికి తిండి లేక, ఉండ డానికి ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంది. సుమారు ఏడేళ్ల క్రితం నెల్లికుదురు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పెండ్యాల దేవేందర్ ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకొని ఉండడానికి ఇల్లు నిర్మించి, తన సొంత ఖర్చులతో ఇప్పటివరకు నిత్యావసర సరుకులు అందిస్తూ.. అన్ని తానై సొంత కొడుకులా చూసుకున్నారు. ఉపేంద్ర మృతి చెందిన విషయం తెలుసుకొని హోలీ పండుగను సైతం లెక్కచేయకుండా హుటాహుటిన ఆలేరు గ్రామానికి చేరుకుని వృద్ధురాలి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసి కన్నీటి పర్యంతమయ్యారు. సీఐ దేవేందర్ మానవీయతను, ఔదార్యాన్ని ఆలేరు గ్రామస్తులతో పాటు మండల ప్రజలు అభినందిస్తున్నారు.





## తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించండి

**భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో ప్రజావాణి ఈ కార్యక్రమ నిర్వహణ, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు, మెనూ అమలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది సమయ పాలన, భోజన ఏర్పాట్లు నాణ్యతలు తనిఖీ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసినందున యంత్రాంగం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# సులభతర విద్యాబోధనకు ఏఐ దోహదం

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- చెన్నారావుపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభం

అక్షర దర్బార్, చెన్నారావుపేట : ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం చెన్నారావుపేట మండలం జల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐతో విద్యా బోధనను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా: కలెక్టర్

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

### అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

### ఏఐ అవసరం : ఎంఈవో కొర్ర సారయ్య

పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచడానికి ఏఐ టెక్నాలజీ చాలా ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అన్నారు. శనివారం మండలంలోని మహేశ్వరం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మూడు, నాలుగు, ఐదో తరగతుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఎక్స్‌ఎల్ టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కంప్యూటర్స్ ల్యాబ్ ను ఎంఈవో సారయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతీ ఒక్కరికి తెలిసి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప్పెపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం మాధురి, మహేశ్వరం ఉన్నత పాఠశాల హెచ్ఎం స్వరూప, పీఎస్ హెచ్ఎం సరితా బాయ్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు భవాని, సౌజన్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ల్యాబ్ ను ప్రారంభిస్తున్న ఎంఈవో



# బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం

## బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు

అక్షర దర్బార్, పరకాల : బహుజన కులాల రాజ్యాధికార సాధకుడు కాన్షీరాం అని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు అన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్శీరాం 91వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం పరకాల పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమం పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల బహుజన కులాలు రాజ్యాధికారాన్ని సాధించుకోగలరని నిరూపించిన గొప్ప రాజనీతిజ్ఞుడు కాన్షీరాం అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేద్కర్, నియోజకవర్గ ఇంచార్జ్ అమ్మ సాంబయ్య, కర్రె రమేష్, ముత్యాల నరేందర్, పసుల భిక్షపతి, దుర్గా ప్రసాద్, మేకల విష్ణు, పసుల రాజు, నాగుల పవన్ కళ్యాణ్, మడికొండ రవళి, శనిగరపు అనిల్, మారపెల్లి హరీష్, రాహుల్, మనోజ్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఐజేయూ నాయకులను కలిసిన పరకాల జర్నలిస్టులు

హనుమకొండ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ ఆలీ, కార్యదర్శి రాంనారాయణ, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదానందంకు పరకాల జర్నలిస్టులు అల్లే రామారావు, బచ్చు పురుషోత్తం, రవి, రాజేందర్ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయ జాతరగా కొమ్మాల జాతర

- ప్రత్యేక ఆకర్షణగా ప్రభ బండ్లు
- రాజకీయ ప్రభలతో పార్టీల బల ప్రదర్శన
- గిర్నిబావి సెంటర్ జనసంద్రం
- పోలీస్ భారీ బందోబస్తు
- నాయకుల అత్యుత్సాహం.. పోలీసుల లాఠీఛార్జీ
- ప్రభ బండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి, మాజీ ఎమ్మెల్యే పెద్ది





అక్షర దర్బార్, దుగ్గొండి: వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతర రాజకీయ ప్రభలతో రాజకీయ జాతరగా మారింది. మండలంలోని పలు గ్రామాలనుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రాజకీయ ప్రభబండ్లు పోటా పోటీగా ఏర్పాటు చేయడంతో జనం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. దీంతో గిర్నిబావి సెంటర్ జన సంద్రమైంది.

### జాతరకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే దొంతి

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొమ్మాల జాతరకు పూర్వ వైభవం వచ్చిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల నుండి కొమ్మాల జాతరకు వెళ్లేందుకు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ ప్రభలను దొంతి మాధవరెడ్డి ప్రారంభించగా, బీఆర్ఎస్ ప్రభలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా ప్రభలను కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశారు. పోటాపోటీగా డీజే పాటలతో, డప్పు చప్పుళ్లతో మహిళలు సైతం పాల్గొని కోలాటాలాడుతూ నృత్యాలు చేస్తూ ప్రభలతో జాతరకు తరలి వెళ్లారు.

### పోలీసుల లాఠీఛార్జీ

కొమ్మాల జాతరకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రాజకీయ ప్రభలు మండలంలోని వివిధ గ్రామాల నుండి ఒక్కసారిగా గిర్నిబావికి చేరుకున్న క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభలను పంపించే క్రమంలో నాయకుల, కార్యకర్తల అత్యుత్సాహంతో రోడ్డుపై ఏర్పాటు చేసిన భారీ కేడ్లను కార్యకర్తలు తొలగించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జీ చేసి చెదరగొట్టారు. అనంతరం పోలీసులు పార్టీల ప్రభ బండ్లను వరుస క్రమంలో జాతరకు తరలించారు.

### పోలీసుల భారీ బందోబస్తు

దుగ్గొండి మండలం నుండి భారీ సంఖ్యలో వివిధ రాజకీయ పార్టీల ప్రభ బండ్లు తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తూర్పు డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, దుగ్గొండి రూరల్ సీఐ సాయి రమణ, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రవికుమార్, రఘుపతి, రాజేష్ రెడ్డి, రవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 20 వేల మొక్కలు అగ్నికి ఆహుతి

- వీటి విలువ సుమారు రూ. 70 లక్షలు
- పెద్దపల్లి రేంజ్‌లోని ప్లాంటేషన్‌లో ప్రమాదం
- ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంతోనే వరుస ఘటనలు



అక్షరదర్బార్, పెద్దపల్లి: పెద్దపల్లి రేంజ్ తక్కళ్లపల్లి సెక్షన్‌లోని 40 ఎకరాల్లో ప్లాంటేషన్ అగ్నికి ఆహుతైంది. సుమారు 20 వేలు మొక్కలు కాలి బూడదయ్యాయి. వీటి విలువ సుమారు రూ. 70 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే తరుచూ ప్లాంటేషన్‌లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు స్థానికంగా ఉండకపోవడం, పర్యవేక్షణ లేకపోవడం, నివారణ చర్యలు చేపట్టకపోవడంతో విలువైన మొక్కలు కాలి బూడదవుతున్నట్లు సమాచారం.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

## కటాక్షపూర్ శివారులో రోడ్డు ప్రమాదం

అక్షర దర్బార్,ఆత్మకూర్ : ఆత్మకూరు మండలం కటాక్షపురం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి శనివారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన నాగశివ (27), ములుగు జిల్లాకు చెందిన సిద్దు రాజు వద్ద ఇసుక లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా , మార్గమధ్యలో కటాక్షపురం శివారు ఎదురుగా వస్తున్న భారీ వాహనం లైట్ ఫోకస్ తో బైకు అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన నాగశివను ఎంజీఎంకు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

# ఘనంగా హనుమాన్ వాహన సేవ



అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలంలోని కేశపురం గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 19 వ బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలో హనుమాన్ వాహన సేవ వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు కంది పూలమ్మ తిరుపతిరెడ్డి దంపతులు, ఆలయ చైర్మన్ కంది సరళ-జితేందర్ రెడ్డి, కంది కృష్ణవేణి మనోహర్ రెడ్డి, కంది శ్రేయ రెడ్డి-అభినయ్ రెడ్డి, కంది మోహన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరలో భక్తుడు మృతి

- వ్యవసాయ బావిలో పడి యువకుడు దుర్మరణం
- మృతుడి స్వగ్రామం సంగెం మండలం పల్లారిగూడ



అక్షరదర్బార్, వరంగల్ : గీసుగొండ మండలం కొమ్మాల జాతరలో భక్తుడు మృతి చెందాడు. కొమ్మాల ముఖ ద్వారం నుండి దేవాలయంవైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న వ్యవసాయ బావిలో పడి యువకుడు దుర్మరణం చెందాడు. సంగెం మండలంలోని పల్లారిగూడకు చెందిన వాసరి అరుణ్‌గా స్థానికులు గుర్తించారు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు.




# మళ్లీ వసూళ్ల దందా
# ఘరు్యా..!

- క్వారీల్లో మొదలైన అక్రమ వసూళ్ల దందా
- ప్రభుత్వ ఆశయాలకు గండి
- జేసీబీ,ఇతర ఛార్జీల పేరుతో బలవంతపు వసూళ్లు
- పట్టించుకోని ఆ అధికారి

అక్షరదర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక రీచుల్లో వసూళ్ల దందా మళ్లీ మొదలైంది. ఇసుక అక్రమ విషయాల్లో సర్కారు కఠినాత్మక నిర్ణయాలను కాంట్రాక్టర్లు బాజాప్త బేఖాతారు చేస్తూ ముందుకుసాగుతున్నారు. ఇందుకు సంబంధిత శాఖ అధికారుల ప్రోద్బలం లభించడంతో ఇసుక కాంట్రాక్టర్లు వినూత్న పద్ధతిలో అక్రమ వసూళ్ల పర్వానికి తెరలేపినట్లుగా తెలుస్తోంది.పట్టించుకోవాల్సిన వారెవ్వరూ అసలే పట్టించుకోకపోతుండడంతో సదరు క్వారీల కాంట్రాక్టర్లు స్వీయ నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వ విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో చేసేదేం లేక ఇసుక లారీల డ్రైవర్లు అక్రమ వసూళ్ల దాస్టీకానికి బలవుతున్నట్టుగా తెలుస్తోంది.

## బలవంతపు వసూళ్ల పర్వం

ఇటీవల మార్కెట్ లో ఇసుకకు మంచి డిమాండ్ పలుకుతుండడంతో మహదేవపూర్ మండలం లో గల క్వారీలకు వందల సంఖ్యలో లారీలు వస్తున్న విషయం తెలిసిందే.అయితే గత కొన్ని నెలలుగా అక్రమ ఇసుక రవాణాపై నిఘా పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలను నిలువరించేలా కట్టుదిట్టమైమైన చర్యలు తీసుకుంటోంది. దీంతో ఆయా క్వారీల్లో ఎక్స్ట్రా బకెట్, లోడింగ్ చార్జీల పేరుతో నడిచే అక్రమ వసూళ్ల దందాకు పూర్తిగా ఫుల్ స్టాప్ పడినట్లయింది.ఇలానే జరిగితే తమ అక్రమ వ్యాపారం కాస్తా పూర్తిగా బందయ్యే ప్రమాదం ఏర్పడుతుందని పసిగట్టిన క్వారీ కాంట్రాక్టర్లు నూతన దందాకు తెరలేపిన తీరు ఔరా అనిపిస్తుంది. పనిగట్టుకొని లారీల్లో ఇసుక ను ఎక్కువగా నింపడం ఆ తర్వాత ఇసుక ఎక్కువగా ఉందని జేసీబీ తో తీయిస్తూ ఒక్కో లారీకి సుమారు రూ. 200 చొప్పున వసూళ్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.పోనీ ఈ డబ్బులేమైనా ప్రభుత్వ ఖజానాకు వెళ్తున్నాయా అంటే అసలే కాకపోగా ప్రయివేట్ వ్యక్తి జేసీబీ పేరుతో క్వారీ కాంట్రాక్టర్లే డబ్బులు దండుకుంటున్నట్లుగా సమాచారం.అంతేకాకుండా జెసిబి ఆపరేటర్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

### ఆ అధికారి చిక్కడు,దొరకడు..

క్వారీల్లో జరుగుతున్న తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పట్టించుకోవాల్సిన ఆ అధికారి కాస్తా పేరుకు మాత్రమే అధికారిగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.ప్రభుత్వ సంకల్పాన్ని కాపాడాల్సిన సదరు అధికారి మళ్ళీ క్వారీల్లో పాత రోజులు తెచ్చేలా ఊతమిస్తున్నట్లుగా ఊహగానాలు వీస్తున్నాయి. క్వారీల్లో తనఖీలు చేపట్టకపోగా ఎవరైనా క్వారీల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేస్తామంటే చిక్కడు దొరకడు అన్న చందంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. కనీసం ఫోన్ లో అయినా సంప్రదిద్దాం అనుకుంటే ఎవరి కాలైనా ఐ డోంట్ కేర్ అంటూ ఫోన్ లిఫ్ట్ చేయకుండా తన ఉద్యోగ విధులు నిర్వర్తిస్తాడని తెలుస్తోంది. ఏదేమైనా జవాబుదారీగా ఉండాల్సిన ఆ అధికారి కాస్త అసలే పట్టించుకోని తన తీరుపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ**

అక్షరదర్బార్, హనుమకొండ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కోసం పోరాడుతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఉద్ఘాటించారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విరాహత్ అలీ పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. డెస్క్ జర్నలిస్టులతో సహా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ అందే విధంగా టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకం కావాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే పోరాడుతున్నదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించారని అన్నారు. సమావేశంలో దాసరి క్రిష్ణారెడ్డి, రాంచందర్, తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, కంకనాల సంతోష్, వేణుమాధవ్, వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# 64 మంది మావోయిస్టుల లొంగుబాటు

అక్షరదర్బార్, భద్రాద్రి కొత్తగూడెం: మావోయిస్టుపార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ, ఛత్తీస్‌గడ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్దఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్పీఎఫ్ వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికిపైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# రేపు ఘన్ పూర్ కు సీఎం రేవంత్ రెడ్డి

- రూ. 629.62 కోట్లతో అభివృద్ధి పనులు
- శివునిపల్లి వద్ద బహిరంగ సభ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- సభా స్థలిని పరిశీలించిన సీపీ సన్‌ప్రీత్‌సింగ్
- భద్రతా చర్యలపై పోలీసులకు దిశానిర్దేశం
- అధికార యంత్రాంగం హైఅలర్ట్

అక్షరదర్బార్, జనగామ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రానికి రానున్నారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన 629.62 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం ఘన్‌పూర్ శివారులోని శివునిపల్లి వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగిించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈక్రమంలోనే శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సభా స్థలాన్ని, బందోబస్తును పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

## రూ. 629.62 కోట్లతో పనులు

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ. 629.62 కోట్ల నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా జఫర్‌గఢ్ మండలం కోనాయిచలంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నారు. నియోజకవర్గ కేంద్రంలో 5.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, రూ. కోటితో ఎస్పీడీసీఎల్ డివిజనల్ ఆఫీస్, కుర్చపల్లి, సాగరం, కొండాపూర్ లో 33/11 కేవీ సబ్ స్టేషన్లు, రూ. 10 కోట్లతో వేలేరు మండలం పీచరలో 220| 130 సబ్ స్టేషన్, రూ. 2 కోట్లతో బంజారా భవన్, రోడ్ల నిర్మాణానికి రూ. 25 కోట్లు మంజూరయ్యాయి. 45. 5 కోట్లతో 100 పడకల ఆసుపత్రి భవనం. రూ. 26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్, రూ. 148 కోట్లతో ఘన్‌పూర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్ వరకు మెయిన్ కెనాల్, లైనింగ్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల కోసం రూ. 53 కోట్లు, నియోజకవర్గంలో 3, 500 ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ కాగా మరో 1500 ఇండ్లు, ఆయిల్ ఫీడ్ కలెక్షన్ సెంటర్ మంజూరు కాగా శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా జనగామ జిల్లాలోని మహిళా సంఘాలకు ఏడు మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్‌రెడ్డి అందించనున్నారు.

## భారీ బందోబస్తు..

సీఎం రేవంత్‌రెడ్డి స్టేషన్ ఘనపూర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివునిపల్లి శివారు ప్రాంతంలో జరిగే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ పరిశీలించారు.



ముఖ్యంగా హెలిప్యాడ్, సభస్థలి, వీఐపీ పార్కింగ్, సాధారణ పార్కింగ్ ఏర్పాట్లతో భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందికి సీపీ తగు సూచనలు చేశారు. ఆయన వెంట డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు డీసీపీ సురేష్ కుమార్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులున్నారు.

## ముఖ్యమంత్రి టూర్ షెడ్యూల్..

బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి మధ్యాహ్నం 12:25 నిమిషాలకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలదేరి 1 గంటకు శివునిపల్లిలోని హెలీప్యాడ్‌లో దిగనున్నారు. 1:10 నుంచి 1:20 వరకు ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను పరిశీలించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులను మహిళా సంఘాల ప్రతినిధులకు అందజేయనున్నారు. 1:25 నుంచి 3 వరకు ప్రజాపాలన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3:10కు శివునిపల్లి హెలీప్యాడ్ నుంచి హెలీక్యాప్టర్‌లో బయలుదేరి హైదరాబాద్‌కు 3: 45 గంటలకు చేరుకోనున్నారు. సీఎం టూర్ షెడ్యూల్ ఖరారవడంతో అధికార యంత్రాంగం అప్ర మత్తమైంది. మరోపక్క ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తున్నాయి.



## సమగ్రంగా బడ్జెట్ రూపొందించాలి

### మేయర్ గుండు సుధారాణి

### అన్ని విభాగాల అధికారులతో సమీక్ష

అక్షరదర్బార్, హన్మకొండ: సమగ్ర సమాచారంతో బడ్జెట్‌కు రూపకల్పన చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడ్ తో కలిసి 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూపకల్పనపై అన్ని విభాగాధిపతులతో మేయర్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆదనపు కమిషనర్, అన్ని విభాగాల అధికారులు వివిధ అంశాలలో బల్దియా ఖర్చుపెడుతున్న, కేటాయించినున్న ఆర్థిక అంశాలను మేయర్, కమిషనర్‌కు వివరించారు. బడ్జెట్‌కు సంబంధించి వివిధ విభాగాల వారు ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే కమిషనర్‌కు సూచించాలని తద్వారా బడ్జెట్ సమగ్రంగా ఆమోదయోగ్యంగా ఉండేలా రూపకల్పన చేయాలని మేయర్ అన్నారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, బయలాజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, సెక్రటరీ అలీవేలు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డలూడదీసి కొడతా..

- అసాంఘిక భాష వాడితే ఊరుకోం..
- నకిలీ జర్నలిస్టులకు రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్
- తన ఫొటోలు దుర్మార్గులు మార్ఫింగ్ చేశారు
- సోషల్ మీడియాపై మంత్రి సీతక్క ఆగ్రహం



అక్షరదర్బార్, హైదరాబాద్: సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టుల ముసుగులో అసాంఘిక భాష వాడితే ఊరుకునేది లేదంటూ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. నోటికి వచ్చింది మాట్లాడి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జర్నలిస్టులకు సైతం విధివిధానాలు రూపొందిస్తామని, అవసరమైతే ప్రత్యేక చట్టాలు తయారు చేస్తామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మగౌరవం చంపుకుని దిగజారుడు రాజకీయాలు చేయరంటూ ముఖ్యమంత్రి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో ఇలాంటి సంప్రదాయం ఎప్పుడూ లేదని, భవిష్యత్‌లో ఇలాగే తప్పుగా మాట్లాడితే ఎవరినీ వదిలిపెట్టేది లేదని, అలాంటి వాళ్ళను గుడ్డలు ఊడతీసి కొడతానని సీఎం రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు.

### సోషల్ మీడియాపై సీతక్క ఫైర్

సోషల్ మీడియాలో తన ఫొటోలు మార్ఫింగ్ చేసి మానసిక క్షోభకు గురి చేశారంటూ మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్నీ కొంతమంది దుర్మార్గులు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియా వల్ల తాను కుమిలిపోయానని, దాన్ని కట్టడించడం చాలా అవసరమని అన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని, దాంతో తాను డీ మోరల్ అయినట్లు సీతక్క వెల్లడించారు. సోషల్ మీడియాను బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారానికి వాడుతోందని, అది కుటుంబాలను బజారుకీడుస్తోందని మండిపడ్డారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హఠాన్మరణం

అక్షర దర్బార్,తొర్రూరు : పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మహ్మద్ యాకూబ్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ విషాదకర ఘటన తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహ్మద్ యాకూబ్ గ్రామానికి మరియు కాంగ్రెస్ పార్టీకే కాకుండా సామాజిక సేవలో కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన గ్రామాభివృద్ధికి చేసిన కృషి చిరస్మణీయమని కొనియాడారు. వారి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే



## అసలు నిందితులెక్కడా?

### *మహాముత్తారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్

అక్షర దర్బార్, కాటారం: మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండీ ఎలాంటి సుంకం లేకుండా మద్యం బాటిల్లు మహాముత్తారం మండలంలో పట్టుబడిన సంఘటనలో అసలైన నిందితులను ఎక్సైజ్ శాఖ అధికారులు తప్పించారని మహాముత్తారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ఆరోపించారు. మహా ముత్తారం మండలంలోని కనుకునూర్, సింగంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో అక్రమ మద్యం పట్టుబడ్డట్లుగా ప్రకటించిన అధికారులు కేవలం ఐదుగురు వ్యక్తులపై మాత్రమే కేసులు నమోదు చేసి చేతులు దులుపు కోవడమేంటని ప్రశ్నించారు. కేవలం కొన్ని మద్యం బాటిల్స్ కోసమే రాష్ట్రాలు దాటి సరఫరా చేసే స్థాయి ఆ ఐదుగురికి లేదని, అసలు నిందితులని విడిచి అమాయక వ్యక్తులని బలి చేయడం సరికాదని ఎద్దేవా చేశార . అసలైన నిందితులను పట్టుకొని వారికి శిక్ష పడేలా చూడాలని లేని పక్షం లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతామని పూర్ణచందర్ హెచ్చరించారు.



బీఆర్ఎస్ కార్యకర్తలతో ధర్నాకు దిగిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

# కొమ్మాల జాతరలో ఉద్రిక్తత

- బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ
- ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నా

అక్షరదర్బార్, నర్సంపేట: వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో రాజకీయ ప్రభ బండ్ల ఆధిపత్య ప్రదర్శన హైటెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలు ఎదురుపడడంతో ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పార్టీల కార్యకర్తలపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. జాతర సందర్భంగా పార్టీల ప్రభ బండ్లతో బలప్రదర్శన చేయడంతో ఉద్రిక్త వాతావరణాన్ని తలపించింది. కొమ్మాల జాతరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రభలతో వేలాది మంది కార్యకర్తలు గిర్నిబావి సెంటర్లో ఒక్కసారిగా చేరుకున్నారు, పోలీసులు అదుపు చేస్తున్నా వినకపోవడంతో లాఠీ ఛార్జ్ చేశారు. ఏసీపీ కిరణ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి పోలీసులతో పరిస్థితిని చక్కదిద్దారు. పోలీసుల తీరును నిరసిస్తూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నా చేపట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి, కావాలని బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేశారని మండిపడ్డారు.

### టెన్షన్ .. టెన్షన్

హోలీ పౌర్ణమి రోజు వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా వైభవంగా జాతర జరుగుతోంది. ఈసారి కూడా ఆనవాయితీ ప్రకారం రాజకీయ పార్టీల ప్రభ బండ్ల ప్రదర్శన టెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు వర్గాలు.. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్సెస్ మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి, ఆలయ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి నేతల వర్గాలు పోటాపోటీగా ఆధిపత్య ప్రదర్శనకు దిగారు. బారీ ప్రభలతో జాతరకు ఫుల్ జోష్ తీసుకువచ్చారు. ఇందులో కొండా వర్సెస్ రేవూరి రెండు వర్గాలు పోటీ పడడంతో ఢీ అంటే ఢీ అన్నట్లుగా పరిస్థితి మారింది.. పోలీసులు రంగంలోకి దిగి అల్లర్లు జరగకుండా అదుపు చేయడంతో ఊపిరిపీల్చుకున్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915